E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 28-05-2025 (వారం) బుధవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



హైదరాబాద్‌లో భారీ వర్షం » 3లో

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజా సంక్షేమం పట్ల చురుకైన వ్యవహారం అవసరం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



- భూ భారతిపై 3 నుంచి సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా సరఫరా చేయాలి
- ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి.. కలెక్టర్లు మరింత ప్రో యాక్టివ్‌గా ఉండాలి
- ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు వివరించాలి..
- దుష్ప్రచారం తిప్పికొట్టాలి..
- రుతుపవనాలు ముందే వచ్చాయి..
- సాగు ఏర్పాట్లు పర్యవేక్షించండి
- కలెక్టర్లు, ఇన్‌చార్జి మంత్రులు రేపు,ఎల్లుండి క్షేత్రస్థాయికి వెళ్లాలి
- రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

ఈ కబురు, హైదరాబాద్: 'ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలి. మరింత ప్రో యాక్టివ్‌గా (చురుగ్గా) ఉండాలి. ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక దోపిడీ జరగకుండా చూడాలి. లబ్ధిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా సరఫరా చేయాలి. ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న సంఘటనలు కూడా విస్తృత ప్రచారంలోకి వస్తున్నాయి. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలులో జాప్యం వల్లనే అని దుష్ప్రచారం జరుగుతోంది. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి. కొన్ని రాజకీయ ప్రేరేపిత సంఘటనలూ జరుగుతున్నాయి. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం సీఎంవో నుంచి ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, వ్యవసాయ శాఖ తదితర అంశాలపై.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ కె.రామకృష్ణారావులతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

పరిహారం ప్రతిపాదనలు పంపండి

'పౌరసరఫరాల శాఖ గతసారి కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ఎంటీ) అధికంగా ధాన్యాన్ని, అదీ తక్కువ సమయంలోనే కొనుగోలు చేయడం అభినందనీయం. 10.50 లక్షల మంది రైతుల దగ్గర్నుంచి 64 ఎల్ఎంటీలకు పైగా ధాన్యం కొనుగోలు చేశాం. గతంలో ఎన్నడూ లేని విధంగా కొనుగోలు చేయడమే కాకుండా రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశాం. ఇప్పటివరకు రూ.12,184 కోట్లు చెల్లించాం. 90 శాతానికి పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ, రాష్ట్రానికి రుతుపవనాలు ముందే రావడంతో కల్లాల వద్ద ధాన్యం తడిసిపోయి కొంతమంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు పంపాలి.

తరువాయి 2లో

# ఇక నుంచి భారత్ వస్తువులే కొందాం..

## మేకిన్ ఇండియాను సాధిద్దాం: ప్రధాని మోదీ



*హోలీ, దీపావళి, గణేష్ చతుర్థి.. ఏ పండుగ అయినా మేడిన్ ఇండియా వస్తువులనే కొందాం, ప్రాడక్టులు కొనేటప్పడు చెక్ చేయండి, వస్తువులు కొనేటప్పడు చైనా డంప్ ను తనిఖీ చేయండి,దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు ,ఆపరేషన్ సిందూర్ అనేది 140 కోట్ల భారత ప్రజల బాధ్యత*

ఈ కబురు,గాంధీనగర్: మనం మేకిన్ ఇండియాను సాధించాలంటే మన దగ్గర తయారు చేసిన వస్తువులనే కొందామంటూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. విదేశీ మార్కెట్‌ను విపరీతంగా పంచేస్తున్న మనం.. ఇక నుంచి మన మార్కెట్‌కే పెద్ద పీఠ వేయాలయన్నారు. ఈ రోజు(మంగళవారం) గుజరాత్ లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. చైనా తయారు చేసే విదేశీ తరహా వస్తువుల్ని కొనాల్సిన అవసరం లేదనే సంకేతాలిచ్చారు.

తరువాయి 2లో

# రాష్ట్ర పునర్నిర్మాణానికి కొత్త దారులు తీసుకుంటాం

*రూ. 500 నోట్లు రద్దు చేయాలి.. చంద్రబాబు సంచలన డిమాండ్..*


*కడపలో టీడీపీ మహానాడు ప్రతినిధుల సభలో పాల్గొన్న సీఎం చంద్రబాబు సంచలన డిమాండ్ చేశారు. రూ. 500 నోట్లను రద్దు చేయాలని అన్నారు చంద్రబాబు. డిజిటల్ కరెన్సీ వాడకం పెరిగిన నేపథ్యంలో అన్ని పెద్ద నోట్లను రద్దు చేస్తే అవినీతికి అడ్డుకట్ట పడుతుందని అన్నారు. గతంలో కేంద్రం డీమానెటైజేషన్ చేపట్టిన సందర్భంలో డిజిటల్ కరెన్సీపై ప్రధాని మోడీకి ఒక రిపోర్ట్ సమర్పించానని.. రూ. 500, వెయ్యి రూపాయల నోట్లను రద్దు చేయాలని.. కొత్తగా తెచ్చిన రూ. 2 వేల నోట్లను కూడా రద్దు చేయాలని సూచించానని అన్నారు చంద్రబాబు.*

తరువాయి 2లో



## తెలంగాణ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల రాక

రాష్ట్ర హైకోర్టుకు జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ లలిత, జస్టిస్ సుమలత , ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్ కలకత్తా హైకోర్టుకు బదిలీ ,కేంద్రానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు » 3లో



## నాడు పటేల్ మాటలు విని ఉంటే.. పహల్గాం దాడి జరిగేది కాదు: ప్రధాని మోదీ



ఉగ్రదాడులతో భారత్‌లో అశాంతిని సృష్టించాలని ప్రయత్నిస్తే మౌనంగా ఉండబోమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. » 2లో



## సింగరేణి జాగృతి ఏర్పాటును ప్రకటించిన కవిత

# యువతకే ప్రాధాన్యత

ఈ కబురు: సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సింగరేణి జాగృతి ఆవిర్భావ సమావేశంలో ఆమె మాట్లాడారు. సింగరేణిలోని 11 ఏరియాల కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ సింగరేణి జాగృతి పనిచేస్తుందన్నారు. కార్మికులు విద్య, వైద్యం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

తరువాయి 3లో



ఐటీఆర్ ఫైలింగ్ గడువు పొడిగింపు.. ఐటీ విభాగం ప్రకటన » 4లో

దంచికొట్టిన జితేశ్ శర్మ..... క్వాలిఫయర్1కు దూసుకెళ్లిన ఆర్సీబీ » 6లో



తెరపై ఒక్కసారి కనిపించకున్నా...లేడీ సూపర్ స్టారే... » 5లో



ఈ 7 సందర్భాల్లో మీ క్రెడిట్ కార్డును జాగ్రత్తగా వాడండి » 4లో



# ప్రపంచంలోని ముస్లిం దేశాల ఐక్యత అవసరం ఖమేనీ



ఈ కబురు: ప్రపంచంలోని ముస్లిం దేశాల ఐక్యత అవసరమని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ పిలుపునిచ్చారు. పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌తో జరిగిన సమావేశం తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా సమస్యపై పాకిస్తాన్ వైఖరిని ఖమేనీ ప్రశంసించారు. అంతేకాకుండా, ఇజ్రాయెల్ తో అమెరికా మధ్యవర్తిత్వం వహించిన అబ్రహం ఒప్పందాలపైన సంతకం చేసిన అరబ్ దేశాలను విమర్శించారు. మరోవైపు, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇరాన్ పర్యటనలో ఉన్నారు. ఈనేపథ్యంలోనే ఖమేనీతో భేటీ అయ్యారు. దక్షిణాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి కోసం ఇరాన్ చేస్తున్న మధ్యవర్తిత్వాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రశంసించారు. అంతేకాకుండా, భేటీకి సంబంధించిన ఫొటోలను పంచుకుంటూ షరీఫ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

తరువాయి 3లో

## మావోయిస్టులను చంపి సంబురాలు చేసుకుంటారా?

» 3లో



## రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం.. పద్మశ్రీ అందుకున్న మందకృష్ణ మాదిగ



ఈ కబురు : పద్మ అవార్డుల రెండవ విడత ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో నటి, భరతనాట్య కళాకారిణి శోభన చంద్రకుమార్‌కు పద్మభూషణ్ అవార్డు, సామాజిక కార్యకర్త, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరించారు.

» 2లో

# విచారణకు.. హాజరు కానున్న కేసీఆర్



జస్టిస్ ఘోష్ కమిషన్ ఎదుట హాజరుకానున్న మాజీ సీఎం

ఈ కబురు, హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు జూన్ 5న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హాజరుకానున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అనుమానిస్తున్న ప్రభుత్వం, వాటిపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించిన విషయం విదితమే. కాగా ఇప్పటికే పలువురు అధికారులను, కాంట్రాక్టు సంస్థలను కమిషన్ విచారించింది. తాజాగా ఈ నెల 20న కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేసింది. జూన్ 5న కేసీఆర్, 6న ఈటల, 9న హరీశ్‌రావు తమ ముందు హాజరు కావాలని సూచించింది.

### సమగ్ర నివేదికతో సిద్ధం!

కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తూ గత ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా కమిషన్‌ను ఏర్పాటు చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది. తాజాగా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేననే వాదన స్వయంగా వినిపించాలని కేసీఆర్ భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉమ్మడి రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టులు మొదలుకుని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వరకు ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలు, పనులు, వెచ్చించిన నిధులు, సమకూరిన ప్రయోజనం తదితర అంశాలన్నింటినీ కమిషన్ ముందు పెట్టేందుకు కేసీఆర్ సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది.

తరువాయి 2లో



## హార్వర్డ్‌పై పోరులో విజయం సాధిస్తాం: ట్రంప్

» 3లో

# సింగరేణి జాగృతి ఏర్పాటును ప్రకటించిన కవిత యువతకే ప్రాధాన్యత



ఈ కబురు: సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సింగరేణి జాగృతి ఆవిర్భావ సమావేశంలో ఆమె మాట్లాడారు. సింగరేణిలోని 11 ఏరియాల కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ సింగరేణి జాగృతి పనిచేస్తుందన్నారు. కార్మికులు విద్య, వైద్యం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణి సంస్థనే అంతం చేయాలని కుట్రలు పన్నుతున్నదని, వాటిని అడ్డుకుంటామన్నారు. సంస్థలో 40 వేల మందికిపైగా కార్మికులు పని చేస్తుంటే వారిలో సగానికిపైగా యువకులే ఉన్నారని చెప్పారు.

సింగరేణి స్కూళ్లలో సీబీఎస్ఈ సిలబస్ పెట్టాలి

సింగరేణి స్కూళ్లను పునరుద్ధరించి.. వాటిలో సీబీఎస్ఈ సిలబస్‌లో విద్యాబోధన చేయాలని కవిత డిమాండ్ చేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ హాస్పిటళ్లలో ఉచిత వైద్యం అందజేయాలన్నారు. కార్మిక కాలనీల్లో మెరుగైన వసతులు కల్పించాలని, తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1970లో నిర్మించిన క్వార్టర్స్ కూలిపోయే దశలో ఉన్నాయని, అన్ని రీజియన్లలో కార్మికుల కోసం కొత్త క్వార్టర్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. భూగర్భ గనుల్లో ఎస్డీఎల్ వెహికిల్స్‌ను సింగరేణి కార్మికులతోనే నడిపించాల్సి ఉండగా.. ప్రైవేటు వాళ్లతో నడిపిస్తున్నారని ఆరోపించారు. ఇది ఓపెన్ కాస్టుల నుంచి కార్మికులను తొలగించే కుట్ర అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా సమకూరుతున్న డీఎంఎఫ్‌టీ నిధులను కార్మికులకు వసతుల కోసం వినియోగించుకుండా సీఎం, డిప్యూటీ సీఎంల నియోజకవర్గాలు కొడంగల్, మధిరకు తరలించుకుపోతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని వెల్లడించారు. జైపూర్ పవర్ ప్లాంట్ సెకండ్ ఫేజ్ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.5 వేల కోట్లతో ప్రతిపాదిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాదిలోపే రూ.9 వేల కోట్లకు పెంచిందన్నారు. సంస్థను తమ అవినీతితో ఈ ప్రభుత్వం దెబ్బతీయాలని చూస్తుందన్నారు. ఎక్స్‌ప్లోజివ్స్ టెండర్లలోనూ భారీ అక్రమాలకు పాల్పడ్డారని, ఏకంగా టెండర్‌ను మూడు రెట్లు పెంచారని తెలిపారు. 130 ఏళ్ల సింగరేణి చరిత్రలోనే ఇంతటి అవినీతిని ఎప్పుడూ చూడలేదన్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని సంస్థను ముంచేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకొని తీరుతామన్నారు.

కార్మికుల సమస్యలపై గనులపై కూర్చుంటా..

సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నారని.. అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదని కవిత అన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని స్పష్టం చేశారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగ నియామకాలు జీఎం స్థాయిలో చేస్తారని.. సీఎం తన పబ్లిసిటీ స్టంట్ కోసం ఉద్యోగులను ఇబ్బంది పెడుతూ హైదరాబాద్‌కు పిలిపించి అపాయింట్‌మెంట్లు ఇస్తున్నారని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికి ఉద్యోగ అవకాశం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి తరఫున సింగరేణి జాగృతి ఉద్యమిస్తుందన్నారు. కార్మికుల కోసం తాను స్వయంగా బొగ్గు గనులు, ఓపెన్ కాస్టుల వరకూ వచ్చి కూర్చుంటానని భరోసా ఇచ్చారు. సింగరేణి జాగృతికి అనుబంధంగా మహిళల విభాగం కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా 11 ఏరియాలకు సింగరేణి జాగృతి కో ఆర్డినేటర్లను నియమించారు. బెల్లంపల్లి ఏరియాకు కిరణ్ ఓరం, శ్రీరాంపూర్‌కు కుర్మ వికాస్, మందమర్రికి ఎస్.భువన్, రామగుండం 1కు బొగ్గుల సాయికృష్ణ, రామగుండం 2కు కె.రత్నాకర్ రెడ్డి, రామగుండం 3కి దాసరి మల్లేశ్, భూపాలపల్లికి నరేశ్ నేత, మణుగూరుకు అజ్మీరా అశోక్ కుమార్, కొత్తగూడెంకు వన్నంరెడ్డి వీర నాగేంద్ర సాగర్, కార్పొరేట్‌కు వసికర్ల కిరణ్ కుమార్, ఎస్టీపీపీ పవర్ ప్లాంట్‌కు కె.రామ్మోహన్ చారిని నియమించారు.

# ప్రపంచంలోని ముస్లిం దేశాల ఐక్యత అవసరం ఖమేనీ

ఈ కబురు: ప్రపంచంలోని ముస్లిం దేశాల ఐక్యత అవసరమని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ పిలుపునిచ్చారు. పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌తో జరిగిన సమావేశం తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా సమస్యపై పాకిస్తాన్ వైఖరిని ఖమేనీ ప్రశంసించారు. అంతేకాకుండా, ఇజ్రాయెల్ తో అమెరికా మధ్యవర్తిత్వం వహించిన అబ్రహం ఒప్పందాలపైన సంతకం చేసిన అరబ్ దేశాలను విమర్శించారు. మరోవైపు, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇరాన్ పర్యటనలో ఉన్నారు. ఈనేపథ్యంలోనే ఖమేనీతో భేటీ అయ్యారు. దక్షిణాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి కోసం ఇరాన్ చేస్తున్న మధ్యవర్తిత్వాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రశంసించారు. అంతేకాకుండా, భేటీకి సంబంధించిన ఫొటోలను పంచుకుంటూ షరీఫ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ముస్లిం సమాజం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లపై ఖమేనీతో చర్చించినట్లు తెలిపారు. ప్రాంతీయ స్థిరత్వం, బలమైన ద్వైపాక్షిక చర్చలు జరిగాయన్నారు. దక్షిణాసియాలో ఇటీవల నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఇరాన్ పోషించిన మధ్యవర్తిత్వాన్ని ఆయన ప్రశంసించారు. ముస్లిం దేశాల్లో శాంతి, సామరస్యం, అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని షరీఫ్ ఈ సందర్భంగా వెల్లడించారు. పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్, ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ఆయన వెంట ఉన్నారు.

**ఇరాన్ అధ్యక్షుడితో భేటీ..**

దీనికి ముందు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజిష్కియాన్‌తో షరీఫ్ భేటీ అయ్యారు. కశ్మీర్, సింధూ జలాల సమస్య సహా అన్ని వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని పెజిష్కియాన్ సూచించారు. వాణిజ్యం, ఉగ్రవాద వ్యతిరేక చర్యలపై భారత్ తో మాట్లాడేందుకు సిద్ధమని చెప్పుకొచ్చారు. మరోవైపు, భారత్‌తో శాంతి చర్చలకు తాము సిద్ధంగా ఉన్నట్లు షరీఫ్ తెలిపారు. న్యూఢిల్లీ యుద్ధ మార్గాన్ని ఎంచుకుంటే తామూ దీటుగానే స్పందిస్తామన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తమకు అప్పగిస్తేనే పాకిస్థాన్ తో చర్చలు జరుపుతామని భారత్ ఇప్పటికే తేల్చి చెప్పింది. ప్రపంచంలోని ముస్లిం దేశాల ఐక్యత అవసరం



# తెలంగాణ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల రాక

మొదటి పేజీ తరువాయి



ఈ కబురు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల్లోని 21 మంది న్యాయమూర్తులను సుప్రీంకోర్టు కొలీజియం బదిలీ చేసింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన కొలీజియం ఈ మేరకు కేంద్రానికి సిఫార్సు చేసింది. బదిలీలకు సిఫార్సు చేసిన వారిలో జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ కన్నెగంటి లలిత, జస్టిస్ చిల్లకూర్ సుమలత కూడా ఉన్నారు. జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ సుమలత మాతృ హైకోర్టు (పేరెంటల్ హైకోర్టు) తెలంగాణ కాగా, జస్టిస్ కన్నెగంటి లలిత తొలుత ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

అనంతరం ఆమె కూడా తెలంగాణకు బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తుండగానే పట్నాకు జస్టిస్ అభిషేక్‌రెడ్డి, కర్ణాటకకు జస్టిస్ లలిత, జస్టిస్ చిల్లకూర్ సుమలత బదిలీపై వెళ్లారు. ఇప్పుడు ఈ ముగ్గురు తెలంగాణ హైకోర్టుకు బదిలీ కానున్నారు. కాగా, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే)గా విధులు నిర్వర్తిస్తున్న జస్టిస్ సుజోయ్‌పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుతం హైకోర్టులో ఏసీజేతో కలిపి 29 మంది న్యాయమూర్తులున్నారు.

ఒకరు బదిలీపై వెళ్లడం, ముగ్గురు న్యాయమూర్తుల రాకతో ఈ సంఖ్య 31కి చేరనుంది. ఇంకా 11 పోస్టులు ఖాళీ ఉండనున్నాయి. అలాగే, మద్రాస్ హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ బట్టు దేవానంద్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసింది. ఇదిలా ఉండగా, త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసినట్లు సమాచారం.

# మావోయిస్టులను చంపి సంబురాలు చేసుకుంటారా?



ఈ కబురు: ఎన్ కౌంటర్‌లో చనిపోయిన మావోయిస్టుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించకుండా పోలీసులే దహన సంస్కారాలు నిర్వహించడం అమానవీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు వీటిని సుమోటాగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలని విజప్తి చేశారు. మంగళవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులతో కలిసి ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. కగార్ ఆపరేషన్ పేరుతో ఈ దేశ ప్రజలైన 800 మందిని కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని, చివరికి మావోయిస్టుల మృతదేహాలను కూడా వారి కుటుంబాలకు అప్పగించకుండా కేంద్రం అత్యంత కృరంగా వ్యవహరించిందన్నారు. ప్రపంచ చరిత్రలో ఏ దేశంలో కూడా ఇలాంటి అమానవీయమైన, అధర్మంతో కూడిన ఘటన చోటు చేసుకోలేదన్నారు. ఇది యుద్ధం కాదని, ఏకపక్షంగా మావోయిస్టులను కాల్చి చంపుతున్నారన్నారు. ఇప్పుడు వారు అధికారంలో ఉన్నామని, ఏది చేసినా చెల్లుతుందని భావిస్తున్నారని కానీ ఏనాటికైనా ఈ ఘటనలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని కేంద్రం గుర్తు ఉంచుకోవాలన్నారు.

మావోయిస్టులు తప్పులు చేస్తే వారిని చట్టబద్ధంగా శిక్షించే అధికారం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలకు ఉందని, కానీ ఇందుకు విరుద్ధంగా ఎన్ కౌంటర్ల పేరుతో మావోయిస్టులను చంపేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ దేశ ప్రజలైన మావోయిస్టులను కాల్చి చంపి.. శత్రు దేశాలతో చర్చలు జరిపి.. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంబురాలు చేసుకుంటారా? అని కూనంనేని మండిపడ్డారు. మావోయిస్టుల ఎన్ కౌంటర్ జరిగిన మరసటి రోజే ఆ స్థలాన్ని కేంద్ర అటవీ పర్యావరణ శాఖ కార్పొరేట్ కంపెనీకి దారదత్తం చేస్తూ ఉత్తర్వులను జారీ చేసిందని కూనంనేని విమర్శించారు. అనంతరం సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. ఆదివాసీలు, మహిళలు, మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



ఈ కబురు : హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సాయంత్రం 8 గంటల సమయంలో నగరంలోని పశ్చిమ, ఉత్తర, మధ్య ప్రాంతాల్లో కుండపోత వర్షా లు కురిశాయి. మియాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ, యూసఫ్ గూడ, శ్రీనగర్ కాలనీ, నేరేడ్ మెట్, సూరారం తదితర ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దాదాపు 2 గంటలపాటు కురిసిన భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. రోడ్లపై నీరు నిలిచి, భారీగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోయాయి.

RC పురంలో 50 మి.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. దక్షిణ హైదరాబాద్‌లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొన్నది. సూచనల ప్రకారం.. నగరంలో సాయంత్రం నుంచి మేఘావృతమైన ఆకాశంతో వర్షం, ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.

ఏదైనా అవసరం అయితే 040-21111111 లేదా 9000113667 నంబర్లకు ఫోన్ చేసి నీరు నిలవడం, చెట్లు కూలడం వంటి వాటికి సహాయం పొందవచ్చునని హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచింది. బృందాలు నీటి నిల్వలను తొలగించడానికి, ఇతర సమస్యలను పరిష్కరించడానికి రంగంలోకి దిగాయి.

# హార్వర్డ్‌పై పోరులో విజయం సాధిస్తాం: ట్రంప్



**హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో తాజాగా ఓ పోస్టు పెట్టారు. "హార్వర్డ్‌కు ప్రభుత్వం నుంచి అందాల్సిన 3 బిలియన్ డాలర్లను అడ్డుకునే అంశాన్ని పరిశీలిస్తున్నా.**

ఈ కబురు,వాషింగ్టన్: హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో తాజాగా ఓ పోస్టు పెట్టారు. "హార్వర్డ్‌కు ప్రభుత్వం నుంచి అందాల్సిన 3 బిలియన్ డాలర్లను అడ్డుకునే అంశాన్ని పరిశీలిస్తున్నా. ఈ మొత్తాన్ని దేశంలోని ట్రేడ్ స్కూళ్లకు బదిలీ చేయాలని భావిస్తున్నా. అమెరికాకు ఇది గొప్ప పెట్టుబడి అవుతుంది. విదేశీ విద్యార్థుల జాబితాను ఆ యూనివర్సిటీ ఇంకా ఇవ్వలేదు. దాని కోసం ఎదురుచూస్తున్నా. దేశానికి ముప్పు రాకుండా ఉండటం కోసం బిలియన్ డాలర్లు ఖర్చు చేశాం. ఆ తర్వాత కూడా ఉన్మాదులు, అమెరికాను ఇబ్బంది పెట్టాలనుకునేవారు ఇంకా ఉన్నారా? అని తెలుసుకోవడం కోసం ఈ జాబితా ఉపయోగపడుతుంది. అప్పుడే అలాంటివారిని మళ్లీ దేశంలోకి రాకుండా నియంత్రించగలం. హార్వర్డ్‌పై మా ప్రభుత్వం విజయం సాధిస్తుంది'' అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వర్సిటీలో మొత్తం 10,158 మంది విద్యార్థులు ఉండగా, అందులో భారతీయులు 788 మంది.

రూ.853 కోట్ల హార్వర్డ్ కాంట్రాక్టుల రద్దుకు ఒత్తిడి

అమెరికాలో అతి పురాతనమైన హార్వర్డ్ యూనివర్సిటీకి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ వర్సిటీకి సంబంధించిన 100 మిలియన్ డాలర్ల (రూ.853.7 కోట్లు) కాంట్రాక్టులను రద్దు చేసుకోవాల్సిందిగా ట్రంప్ సర్కారు తాజాగా ఫెడరల్ ఏజెన్సీలపై ఒత్తిడి తెస్తోంది. పరిపాలన యంత్రాంగానికి సంబంధించిన సీనియర్ అధికారి ఒకరు ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించారు. హార్వర్డ్ కాంట్రాక్టులను సమీక్షించి, ప్రత్యామ్నాయాలను వెదకాల్సిందిగా జనరల్ సర్వీసెస్ అడ్మినిస్ట్రేషన్ ఆయా ఏజెన్సీలకు లేఖ రాసింది. ట్రంప్ సర్కారు ఇదివరకే తీసుకొన్న నిర్ణయాలపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం న్యాయపోరాటం చేస్తున్న

# జూన్ 2న యువ వికాసం మంజూరు పత్రాలు

*ఈ కబురు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హత సాధించిన లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ రెండో తేదీన మంజూరు పత్రాలను అందిస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. ఈ మంజూరు పత్రాల పంపిణీకి క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. యువ వికాసం పథకం అమలు పురోగతిపై మంగళవారం సచివాలయంలో సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.*

ఈ సందర్భంగా అధికారులకు భట్టి పలుసూచనలు చేశారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించాలన్నారు. జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జూన్ 16వ తేదీ నుంచి స్వయం ఉపాధి యూనిట్ల ప్రారంభోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. గాంధీ జయంతి నాటికి యూనిట్లన్నీ గ్రౌండింగ్ అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.

సంక్షేమ శాఖ అధికారులు బ్యాంకర్లతో తరచూ మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకాన్ని విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కీర్తి ప్రతిబింబించేలా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు: తెలంగాణ రాష్ట్ర చరిత్ర, కీర్తి ప్రతిబింబించేలా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, ఇందు కోసం ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులకు సూచించారు. ఆవిర్భావ దినోత్సవ సమన్వయ సమావేశం మంగళవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లపై భట్టి సమీక్షించారు. సమావేశంలో భాగంగా భట్టి మాట్లాడుతూ ఈసారి అవతరణ వేడుకలకు అతిథులుగా జపాన్ మేయర్‌తో పాటు మిస్‌వరల్డ్ విజేతలు హాజరవుతారని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.






## క్విక్ కామర్స్, ఫిన్‌టెక్‌పై ఫోకస్..

**ఈ ఏడాదిలో 5 వేల నియామకాలకు సిద్ధమైన ఫ్లిప్‌కార్ట్**

ఈ ఏడాదిలో కొత్తగా 5 వేల మందిని నియమించుకొనేందుకు వాల్‌మార్టుకు చెందిన ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ సిద్ధమైంది. వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ పెద్ద ఎత్తున నియామకాలు చేపట్టనుంది. ఈ ఏడాది 5,000 మందిని నియమించుకొనేందుకు సిద్ధమవుతోంది. క్విక్ కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధ రంగాల్లో విస్తరణపై దృష్టి సారించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా కంపెనీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్లిప్‌కార్ట్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సీమా నాయర్ ఈ నియామక ప్రణాళికలను ప్రకటించారు. 'మినిట్స్' పేరిట క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న ఫ్లిప్‌కార్ట్ తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. దీని ద్వారా వినియోగదారులకు వేగవంతమైన డెలివరీ సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ పేమెంట్స్ జరిపేందుకు సూపర్.మనీ పేరుతో తీసుకొచ్చిన అప్లికేషన్‌పై దృష్టి సారించింది. ఈ విభాగాల్లో డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నూతన నియామకాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఈ చర్య కంపెనీ అభివృద్ధికి దోహదం చేస్తుందని భావిస్తోంది.

ఫ్లిప్‌కార్ట్ సంస్థ భారత మార్కెట్లో తన స్థానాన్ని బలోపేతం చేసుకొనేందుకు వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తోంది. ఫ్యాషన్ రంగంలోనూ తన సత్తా చాటుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లోనూ దూకుడుగా పెట్టుబడుల్ని పెడుతోంది. ఈ ఏడాదిలో ఏఐపై పెట్టుబడులు ఆరు రెట్లు పెరిగాయి. మరోవైపు పబ్లిక్ ఇష్యూ కోసం సిద్ధమవుతున్న ఫ్లిప్‌కార్ట్ తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించాలని భావిస్తోంది.

## ఐటీఆర్ ఫైలింగ్ గడువు పొడిగింపు.. ఐటీ విభాగం ప్రకటన




**ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలు గడువును కేంద్రం పొడిగించింది. సెప్టెంబర్ 15 వరకు అవకాశం కల్పించింది.**

ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలు విషయంలో ఐటీ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను రిటర్నుల దాఖలు గడువును పొడిగించింది. 2025 జులై 31తో గడువు ముగియనుండగా.. సెప్టెంబర్ 15 వరకు పన్ను చెల్లింపుదారులకు అవకాశం కల్పించింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.

"202526 మదింపు సంవత్సరానికి నోటిఫై చేసిన ఐటీఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా సిస్టమ్‌ను సిద్ధం చేయడానికి కొంత గడువు పడుతుంది. ఎలాంటి అవాంతరాలు లేకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం జులై 31తో ముగియనున్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తున్నాం" అని ఆదాయపు పన్ను శాఖ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ వేరేగా విడుదల చేస్తామని పేర్కొంది.

## ఎయిర్‌టెల్ ఆల్‌ఇన్‌వన్ ప్లాన్.. రూ.279 రీఛార్జితో 25+ఓటీటీలు

**ఎయిర్‌టెల్ ఆల్-ఇన్-వన్ ఓటీటీ ప్లాన్లను తీసుకొచ్చింది. వాటి పూర్తి వివరాలు ఇవే..**

ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ యూజర్ల కోసం కొత్త ఓటీటీ ప్యాక్‌ను తీసుకొచ్చింది. దేశంలోనే మొట్టమొదటి ఆల్ఇన్‌వన్ ఓటీటీలతో కూడిన ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. నెట్‌ఫ్లిక్స్, జియో సినిమా, జీ5, సోనీలివ్ వంటి 25కు పైగా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఈ ప్లాన్లతో యాక్సెస్ చేయొచ్చు. ఎంట్రీ లెవల్ ప్లాన్ ధర రూ.279గా నిర్ణయించింది. ఓటీటీ ప్లాన్స్‌తో పాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ కావాలనుకొనే వారి కోసం ఇందులో రెండు ప్లాన్లు ఉన్నాయి.

**ప్లాన్ల వివరాలు ఇవే..**

రూ.279 ప్లాన్: నెట్‌ఫ్లిక్స్ బేసిక్ సబ్‌స్క్రిప్షన్, జీ5, జియోహాట్‌స్టార్, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే ప్రీమియం ప్లాట్‌ఫామ్‌లు యాక్సెస్ పొందొచ్చు. ఒక నెల వ్యాలిడిటీతో ఈ ప్లాన్ తీసుకొచ్చింది. దీని రీఛార్జితో యూజర్లు రూ.750 విలువైన ప్యాక్ ప్రయోజనాలు పొందుతారని ఎయిర్‌టెల్ చెబుతోంది. ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ యాప్ ద్వారా సభ్యత్వం పొందొచ్చు.




**రూ.598 ప్లాన్**: నెట్‌ఫ్లిక్స్ బేసిక్, జీ5, జియోహాట్‌స్టార్, ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ప్లే ప్రీమియం సభ్యత్వంతో పాటు అన్‌లిమిటెడ్ 5జీ, అన్‌లిమిటెడ్ కాల్‌స్‌ను కూడా అందిస్తోంది. దీని వ్యాలిడిటీ 28 రోజులు

రూ.1,729 ప్లాన్: నెట్‌ఫ్లిక్స్ బేసిక్, జీ5, జియోహాట్‌స్టార్, ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ప్లే ప్రీమియం సభ్యత్వంతో పాటు అన్‌లిమిటెడ్ 5జీ, అన్‌లిమిటెడ్ కాల్‌స్‌ను కూడా అందిస్తోంది. 84 రోజుల వ్యాలిడిటీతో ఈ ప్లాన్ తీసుకొచ్చారు.

టెలికాం రంగంలో జియో, ఎయిర్‌టెల్ మధ్య చాలా కాలంగా గట్టి పోటీ ఉంది. యూజర్లను ఆకట్టుకొనేందుకు ఇరు సంస్థలు తెగ పోటీ పడుతుంటాయి. గత వారంలోనే గూగుల్‌తో జట్టుకట్టి ఎయిర్‌టెల్ క్లౌడ్ స్టోరేజ్ సబ్‌స్క్రిప్షన్ సేవల్ని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపింది. తాజాగా ఆన్‌ఇన్‌వన్ ఓటీటీ ప్లాన్లతో మరింత మంది యూజర్లను రాబట్టుకోవాలని చూస్తోంది. ట్రాయ్ డేటా ప్రకారం.. మార్చిలో ఎయిర్‌టెల్ 1.65 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లను పెంచుకుంది. దీంతో వినియోగదారుల సంఖ్య 386.96 మిలియన్లకు చేరుకుంది. మార్కెట్లో 33.61 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది.




# ఈ 7 సందర్భాల్లో మీ క్రెడిట్ కార్డును జాగ్రత్తగా వాడండి

**కొన్నిసార్లు క్రెడిట్ కార్డును ఉపయోగించకూడని సందర్భాలు, జాగ్రత్తగా ఉపయోగించే సందర్భాలు కూడా ఉంటాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.**

**క్రెడిట్ కార్డు ఒక ప్రముఖ ఆర్థిక సాధనమని మనందరికీ తెలిసిందే. ఇది స్వల్పకాలిక రుణ అవకాశాన్నిస్తూ, కార్డుదారుడి కొనుగోలు శక్తిని పెంచుతుంది. అంతేకాకుండా, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులు..సురక్షితమైన, వేగవంతమైన ప్రక్రియగా ఉండడం వల్ల చాలా మంది ఇలాంటి లావాదేవీలపై ఆసక్తి చూపుతుంటారు. క్రెడిట్ కార్డులు అందించే కొన్ని ఆకర్షణీయ ప్రయోజనాల వల్ల చాలా మంది అన్ని రకాల ఖర్చులకు..రెండవ ఆలోచన లేకుండా కార్డు స్వైప్ చేయడానికే మొగ్గుచూపుతారు. దీనివల్ల కొనుగోళ్లకు క్రెడిట్ కార్డులపై పూర్తిగా ఆధారపడతారు. అయితే, ఇది కచ్చితంగా అన్ని రకాల ఖర్చులకు, చెల్లింపులకు ఉత్తమమైంది కాదు. క్రెడిట్ కార్డును కొన్ని ఖర్చులకు/చెల్లింపులకు ఉపయోగించకూడని సందర్భాలు ఉంటాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.**

### ఇంటి ఖర్చులు

అనేక ఆన్‌లైన్ స్టోర్స్/సంస్థలు మీకు రివార్డ్ పాయింట్లను సంపాదించగల కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డులను అందిస్తుంటాయి. దీనివల్ల చాలా మంది వ్యక్తులు క్రెడిట్ కార్డులతో తమ రోజువారీ షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. చాలా మంది, తమకు కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ లేకపోయినా, సాధారణ క్రెడిట్ కార్డ్ కనీస కొనుగోలు పరిమితిని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతారు. ఒక మంచి క్రెడిట్ కార్డు వార్షిక ఛార్జీలను మాఫీ చేయగలదు లేదా మంచి రివార్డులను సంపాదించగలదు. అయితే, కిరాణా సామాగ్రి, ఇంటి అద్దె మొదలైన మీ నెలవారీ ఖర్చులను కూడా కార్డుతో చెల్లించడం వల్ల మీ బడ్జెట్ కంటే ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది, అన్ని ఖర్చులకు క్రెడిట్ కార్డును ఉపయోగించే అలవాటును కూడా పెంచుతుంది. సమయానికి బిల్లు చెల్లించలేకపోతే ఇలాంటివి దీర్ఘకాలంలో భారీ రుణాన్ని సృష్టిస్తాయి. ఈ రుణాలను తిరిగి చెల్లించడం సవాలుగా మారుతుంది. అందువల్ల, మీ ఇంటి ఖర్చులన్నింటికీ మీ క్రెడిట్ కార్డును ఉపయోగించడం మంచిది కాదు. కొన్నింటికి నగదును ఉపయోగించడమే ఆర్థికంగా మేలు చేస్తుంది.

### ఈఎంఐలు

మీ నెలవారీ రుణ చెల్లింపులను క్రెడిట్ కార్డ్‌తో చెల్లించడం సర్వసాధారణం కానప్పటికీ, అనేక ఫిన్‌టెక్ కంపెనీలు, యాప్ ఆధారిత రుణ సంస్థలు, తక్షణ రుణ సౌకర్యం కల్పించే సంస్థలు..క్రెడిట్ కార్డ్‌ల ద్వారా రుణ చెల్లింపులను చేసే సౌకర్యాన్ని అందించడం ప్రారంభించాయి. కొన్ని సందర్భాల్లో మీకు నగదు కొరత ఉండొచ్చు. అలాంటప్పుడు క్రెడిట్ కార్డ్ సహాయంతో మీ EMIలను చెల్లించడం సౌకర్యంగా ఉంటుందని మీరు తప్పక భావిస్తారు. అయితే, మీరు క్రెడిట్ కార్డ్ బిల్లును గడువు తేదీలోపు తిరిగి చెల్లించలేకపోతే, ఇలాంటి రుణ చెల్లింపులు మీకు చాలా ఖరీదైనదిగా మారతాయి. ఇది రుణం కాబట్టి, మీరు ఇప్పటికే దానిపై వడ్డీని చెల్లిస్తుంటారు. మీ క్రెడిట్ కార్డ్ బకాయిలను తిరిగి చెల్లించలేకపోవడం వల్ల దానిపై కూడా వడ్డీ పెరుగుతుంది. దీనివల్ల రుణ బాధ్యతలు మరింతగా పెరిగిపోతాయి. కాబట్టి, రుణ చెల్లింపులకు క్రెడిట్ కార్డును ఉపయోగించకపోవడమే మేలు.

### నగదు అడ్వాన్స్

క్రెడిట్ కార్డ్ ద్వారా నగదు ఉపసంహరించడం.. తక్షణమే డబ్బు పొందడానికి ఒక మార్గం. కొంత మంది కార్డుదారులు క్రెడిట్ కార్డుపై క్యాష్ అడ్వాన్స్, డెబిట్ కార్డులా కార్డును స్వైప్ చేయడం లాంటిదని అనుకుంటారు. కానీ, క్రెడిట్ కార్డు సంస్థ అడ్వాన్స్ మొదటి రోజు నుంచే వడ్డీని వసూలు చేస్తుంది. వడ్డీతో పాటు, క్యాష్ అడ్వాన్స్ రుసుము కూడా వసూలు చేస్తుంది. ఈ సదుపాయాన్ని ఉపయోగించడం ద్వారా మీరు తీసుకున్న దానికంటే చాలా ఎక్కువ, అంటే నెలకు 3% లేదా అంతకంటే ఎక్కువ వడ్డీ కూడా చెల్లించాల్సి వస్తుంది. ఈ వడ్డీ రేటు బ్యాంకును బట్టి మారుతుంది. కాబట్టి, క్రెడిట్ కార్డుతో క్యాష్ అడ్వాన్స్ తీసుకోవడం అర్థవంతం కాదు. మీకు ఏదైనా అత్యవసర పరిస్థితికి డబ్బు అవసరమైతే, క్యాష్ అడ్వాన్స్‌కు బదులు వెంటనే పొందగలిగే వ్యక్తిగత రుణాల కోసం బ్యాంకులు, NBFCలను సంప్రదించి తక్కువ వడ్డీ రేటుకు రుణాన్ని తీసుకోవడం మేలు. ఇలాంటి వ్యక్తిగత రుణాలకై ఎల్లప్పుడు మంచి క్రెడిట్ స్కోరును నిర్వహించడం ఇంకా మంచిది.

### ఖరీదైన కొనుగోళ్లు

కొంత మంది కార్డుదారులు తక్షణ ఆర్థిక ఒత్తిడి లేకుండా ఉండడానికి క్రెడిట్ కార్డులను ఉపయోగించి ఖరీదైన కొనుగోళ్లు చేయడానికి ఆసక్తి చూపుతారు. అయితే, తిరిగి చెల్లించే సమయం దగ్గరకు వచ్చేసరికి వారికి టెన్షన్ తప్పదు. వాస్తవానికి, మీరు నిర్ణీత సమయంలో తిరిగి చెల్లించలేని ఖరీదైన కొనుగోళ్లు చేయడం వల్ల రుణ ఉచ్చులో చిక్కుకుంటారు. అందుచేత, మీ క్రెడిట్ కార్డులను తెలివిగా ఉపయోగించడం చాలా ముఖ్యం. సకాలంలో చెల్లింపులు చేస్తారని మీరు కచ్చితంగా భావించినప్పుడు లేదా అవకాశం ఉన్నప్పుడు మాత్రమే కార్డు ద్వారా ఖరీదైన కొనుగోళ్లకు వెళ్లాలి. మరికొంత మంది కార్డుదారులు ఖరీదైన ఉత్పత్తులు, సేవలకు ఖర్చులు చేసి, వాటిని తిరిగి చెల్లించలేకపోయినా, క్రెడిట్ కార్డ్ EMI సౌకర్యాన్ని ఎంచుకోవాలని ప్లాన్ చేస్తుంటారు. క్రెడిట్ కార్డులపై అధిక వడ్డీ రేటు ఉంటుందని గమనించాలి. కాబట్టి, ఖరీదైన కొనుగోళ్లు చేసినప్పుడు దాన్ని తీర్చడానికి తగిన ప్లాన్ కూడా ముందు నుంచి సిద్ధం చేసుకోవాలి లేదా ఇలాంటి కొనుగోళ్లకై క్రెడిట్ కార్డును వాడకూడదు.

### అంతర్జాతీయ ప్రయాణాలు

అంతర్జాతీయ ప్రయాణ ఖర్చులకు క్రెడిట్ కార్డును ఉపయోగించవచ్చు. అయితే, మీ క్రెడిట్ కార్డ్‌ను భారతదేశం బయట స్వైప్ చేసినప్పుడల్లా, కార్డు ప్రొవైడర్ మీ వద్ద విదేశీ లావాదేవీ రుసుమును వసూలు చేస్తారని తెలుసుకోవాలి. అది స్థిరంగా లేదా లావాదేవీ మొత్తంలో ఒక శాతంగా ఉండవచ్చు. ఈ ఛార్జీలు మీ అంతర్జాతీయ ఖర్చులను మరింత ఖరీదైనవిగా చేస్తాయి. అందువల్ల, విదేశీ లావాదేవీల రుసుములను నివారించడానికి, మీ లావాదేవీలను మరింత సురక్షితంగా ఉంచడానికి, ఫారెక్స్ కార్డులను ఉపయోగించడం మంచిది. ఈ ప్రీలోడెడ్ కార్డులు పోయినా లేదా చోరీకి గురయినా, కార్డులో లోడ్ చేసిన మొత్తం మాత్రమే రిస్క్‌లో ఉంటుంది. అదే క్రెడిట్ కార్డు అయితే, కార్డు పరిమితి మేరకు కోల్పోయే అవకాశముంటుంది.

### వైద్య బిల్లులు

వైద్య అత్యవసర పరిస్థితి ఎప్పుడైనా రావచ్చు. మీకు ఆరోగ్య బీమా పాలసీ లేకపోతే, వైద్య బిల్లులను నిర్వహించడం సవాలుగానే ఉంటుంది. అయితే,, మీ వైద్య బిల్లులను చెల్లించడానికి క్రెడిట్ కార్డును ఉపయోగించడం మంచి ఎంపిక కాదు. వైద్య చికిత్సలు ఖరీదైనవి కాబట్టి, తదుపరి బిల్లింగ్ చక్రంలో మీ బకాయిలను పూర్తిగా క్లియర్ చేయలేకపోవచ్చు. ఇలాంటప్పుడు క్రెడిట్ కార్డ్‌లో అధిక బకాయి బ్యాలెన్స్, అధిక వడ్డీ రేటు..ఖర్చును మరింతగా పెంచుతాయి. అందువల్ల ఏదో ఒక అత్యవసర సందర్భంలో తప్ప వైద్య బిల్లులకు క్రెడిట్ కార్డును తరచూ వాడకపోవడమే మంచిది. ఇందుకుగానూ, సరైన ఆరోగ్య బీమా పాలసీతో మిమ్మల్ని మీరు కవర్ చేసుకోవడం ఉత్తమం. బీమా కవర్ లేనివారికి అత్యవసరంగా డబ్బు అవసరమైతే, వ్యక్తిగత రుణాన్ని తీసుకోవడం మేలు. సాధారణంగా, క్రెడిట్ కార్డులతో పోలిస్తే ఇవి తక్కువ వడ్డీ రేట్లను కలిగి ఉంటాయి.

### డౌన్ పేమెంట్

ఇల్లు, కారు లాంటి రుణాలకు డౌన్ పేమెంట్ తప్పనిసరి. కొన్నిసార్లు డౌన్ పేమెంట్ మొత్తం చెల్లించడం కూడా కొంత మందికి ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా. గృహ రుణం వంటి పెద్ద రుణాలకు నగదు కొరతలో ఉండి డౌన్ పేమెంట్ చెల్లించడానికి ఇబ్బంది పడుతుంటే, కొందరు వ్యక్తిగత రుణం లేదా క్రెడిట్ కార్డ్ క్యాష్ అడ్వాన్స్‌ను ఎంచుకోవాలని భావిస్తారు. అయితే, డౌన్ పేమెంట్ చెల్లించడానికి..క్రెడిట్ కార్డ్ లేదా ఏదైనా ఇతర రుణం తీసుకున్నా అది మంచిది కాదు. అధిక వడ్డీతో తీసుకున్న డబ్బుతో డౌన్ పేమెంట్ చెల్లించడం వల్ల అది కూడా మీకు భారమవుతుంది. ముఖ్యంగా, డౌన్ పేమెంట్ కూడా మీరు చెల్లించలేకపోతున్నారంటే మీకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నట్లే. ఇలాంటి పరిస్థితుల్లో రెండు రుణాల అసలు, వడ్డీ మీకు మరింత భారమవుతాయి. కాబట్టి, డౌన్‌పేమెంట్‌కు సరిపడా నగదు మీ వద్ద సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే పెద్ద రుణాలకు వెళ్లడం మేలు.

## హైదరాబాద్‌లో తగ్గిన బంగారం ధర.. మీ నగరంలో ఎంతంటే..?

**తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..**

పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..


### బంగారం గురించి..

బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ , బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది.

నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది.

బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది. కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది.కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్‌టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.






## దీ సిజ్లింగ్ తారా గ్లామర్ అండ్ ఎనర్జీతో రావడానికి సిద్ధంగా ఉంది.. కలర్ ఫుల్‌గా నిధి అగర్వాల్ పోస్ట్

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హరిహర వీరమల్లు'. క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ సంయుక్తంగా తెరకెక్కించిన ఈ మూవీలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిన ఈ చిత్రం భారీ అంచనాల మధ్య జూన్ 12 ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. దీంతో వరుస అప్‌డేట్స్ ఇస్తున్నారు చిత్ర బృందం. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా నుంచి నాలుగో పాట 'తారతార' రిలీజ్ కాబోతున్నట్లు అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ పాట రిలీజ్ టైమ్ అనౌన్స్ చూస్తూ నిధి అగర్వాల్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. 'ది సిజ్లింగ్ 'తారతార' ఫుల్ ఎనర్జీ అండ్ గ్లామర్ విజృంభించడానికి సిద్ధంగా ఉంది! హరిహరవీరమల్లు 4వ సింగిల్ రేపు ఉదయం 10:20 గంటలకు రాబోతుంది. జూన్ 12, 2025 నుండి ప్రపంచవ్యాప్తంగా సినిమాహాళ్లలో హరిహర వీరమల్లు సందడి చేయనుంది' అంటూ షేర్ చేసిన పోస్టర్ ప్రజెంట్ నెట్టింట ఆకట్టుకుంటోంది. కాగా.. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలె ఎ. దయాకర్ రావు దీనిని భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో పూజా పొన్నాడ, బాబీ డియోల్, సత్య రాజ్, నర్గీస్ ఫక్రీ, విక్రమ్ జీత్ విర్క్, నాజర్, నోరా ఫతేహి, అనసూయ కీలక పాత్రలో కనిపించనున్నారు.



### తెరపై ఒక్కసారి కనిపించకున్నా...
## లేడీ సూపర్ స్టారే...

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కుమార్తె సీతార ఘట్టమనేనిపేరు ఇప్పుడు ప్రకటనల ప్రపంచంలో మార్మోగుతోంది. అయితే ఓ అగ్రనటుడి కుమార్తెగానో లేక బాల నటిగానో కాదు కానీ, తెలుగు రాష్ట్రాల్లో అత్యంత పిన్న వయస్కురాలైన యాడ్ ఫేస్‌గా ఆమె సంచలనం సృష్టిస్తోంది. ప్రముఖ సంస్థలకు బ్రాండ్ అంబాసడర్‌గా, యాడ్ మోడల్‌గా ఆమె చూపిస్తున్న టాలెంట్‌కు సినీ వర్గాలు సైతం ఆశ్చర్యపోతున్నాయి. ఆమె వయస్సు కేవలం 11 ఏళ్లు మాత్రమే అయినా, చూపే ప్రొఫెషనలిజం, కెమెరా ముందు చూపుతున్న కాన్ఫిడెన్స్ చూసి యాడ్ రూపకర్తలు ఆమెవైపు అమితంగా ఆకర్షితులవుతున్నారు.



సీతార కెమెరా ముందు మొదటిసారి కనిపించింది ఓ ఫ్యామిలీ యాడ్‌లో. అందులో తన తల్లి నమ్రత శిరోద్కర్, తండ్రి మహేష్ బాబుతో కలిసి ఓ జ్యూవెలరీ బ్రాండ్ ప్రచారంలో కనిపించింది. ఆ యాడ్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు, బ్రాండ్‌కు పెద్దగా ప్రాచుర్యం వచ్చింది.అప్పటి నుంచి సీతారకు యాడ్స్ ఆఫర్లు వెల్లువెత్తడం ప్రారంభమైంది. అనుకోకుండా చేసిన యాడ్‌తో వచ్చిన పాప్యులారిటీతో ఇతర బ్రాండ్లు కూడా ఆమెను సంప్రదించాయి. ఆ తర్వాత ఆమె 'బేబీ స్కిన్ కేర్', 'ఎడ్యుకేషన్ ప్యాకేజింగ్', 'ఫ్యాషన్' వంటి విభాగాల్లో చేసిన యాడ్స్ లక్షల సంఖ్యలో వ్యూస్ ఆదరణ సాధించాయి. పిఎంజె జ్యూయల్స్, ఒట్లో క్లోతింగ్, టాటా సంపన్న జూనియర్ ఫుడ్స్, ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, మామిఎర్త్, జీ తెలుగు ఫ్యామిలీ ప్రోమో, ట్రెండ్స్... ఇలా అనేక టాప్ బ్రాండ్స్‌లో ఆమె కనిపిస్తోంది. వీటిలో తన డాడీ మహేష్‌తో కలిసి చేసిన ట్రెండ్స్ సంస్థ యాడ్ నిజంగా ట్రెండ్ సెట్టర్ అనే చెప్పాలి.

యాడ్, ఫిల్మ్ ఇండస్ట్రీ వర్గాల ప్రకారం, సీతార ఒక్కో యాడ్ కు రూ. 15 - 25 లక్షల వరకు పారితోషికం అందుకుంటోంది. వార్షికంగా ఆమె చేసే ప్రచారాల ద్వారా రూ. 2.5 కోట్ల పైగా ఆదాయం వస్తోందని యాడ్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతేకాదు, ఈ ఆదాయం ప్రత్యేకంగా ఆమె పేరిట ఓ ట్రస్ట్ ఖాతాలో వేస్తున్నామని, ఈ మొత్తం భవిష్యత్తులో ఆమె విద్య, క్రియేటివ్ అభిరుచుల విస్తృతికి ఉపయోగించనున్నట్లు సమాచారం. కెమెరా ఫ్రెండ్లీ ఫేస్ కావడంతో పాటు అమాయకత్వంతో కూడిన గ్లామర్ సితారకు ప్లస్ అవుతోంది. అలాగే తండ్రి, తల్లి నుంచి వారసత్వంగా వచ్చిన అభినయ ప్రతిభ కూడా ఆమెకు మరో బలం. ముఖ్యంగా తల్లి నమ్రత శిరోద్కర్ గతంలో మిస్ ఇండియా గా ఉన్నందున, ఫ్యాషన్, కెమెరా నైపుణ్యాల్లో తల్లి గైడెన్స్ ఆమెకు బాగా ఉపయోగపడుతోంది.

### ఇంతింతై..సితార స్టారై...

ఇప్పటికే సితార పేరుతో ఇంటర్నెట్‌లో ప్రత్యేక ఫ్యాన్ పేజీలు ఉన్నాయి. ఆమె ఏ వీడియో వదిలినా మిలియన్ల వ్యూస్ వస్తాయి. ప్రస్తుతం తను పూర్తిగా చదువుపై దృష్టి పెట్టింది, అయితే యాడ్ ఫిల్మ్‌స్‌ను పేషన్‌గా తీసుకుంటోందో లేక రేపటి బిగ్ స్క్రీన్ ఎంట్రీకి రిహార్సల్‌గా తీసుకుంటుందో గానీ... తెరపై నైపుణ్యం పెరిగే కొద్దీ, ఆమె పెద్ద తెరపై నటిగా అడుగు పెట్టే అవకాశాలు ఎక్కువగానే కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఆమెను 'చైల్డ్ లీడ్ రోల్'లో తీసుకోవాలని కొందరు డైరెక్టర్లు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.

చిన్న వయసులో పెద్ద నెపథ్యంతో తెరపైకి వచ్చినా, ఆమె చూపిస్తున్న ప్రతిభ మాత్రం పూర్తిగా ఒరిజినల్. ఇదే విధంగా తండ్రి స్టార్ పవర్, తల్లి గైడెన్స్, తన స్వంత ప్రతిభ మేళవిస్తూ సితార కొనసాగితే ఆమె చరిత్ర సృష్టించకుండా అసాధ్యం అనే చెప్పాలి. ఇప్పుడు యాడ్ ప్రపంచంలో చైల్డ్ ఐకాన్ గా ఆమె సృష్టిస్తున్న సందడి చూస్తుంటే, అప్పుడే ఏమైంది? ''ఇంకా చాలా ఉంది చూడడానికి!'' అనిపించడం మాత్రం ఖాయం.

## మరో డిఫరెంట్ సినిమాతో అల్లరోడు!


టాలీవుడ్‌లో కామెడీ తరహా సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న అల్లరి నరేశ్.. ఇప్పుడు చాలా స్లో అయిపోయాడు. ఒకటి అరా సీరియస్ లేదా కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీస్ చేస్తున్నప్పటికీ అనుకున్న ఫలితం దక్కట్లేదు. అయినా సరే మూవీస్ చేస్తూనే ఉన్నాడు. గతేడాది డిసెంబరులో చివరగా 'బచ్చలమల్లి' అనే రస్టిక్ మూవీలో కనిపించాడు. ప్రస్తుతం ఓ హారర్ థ్రిల్లర్ మూవీ చేస్తున్నాడు.

ఇప్పుడు అల్లరి నరేశ్ చేయబోయే సినిమా కోసం ఓ క్రేజీ టైటిల్ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడంతా మాస్ ట్రెండ్ నడుస్తున్న నేపథ్యంలో 'ఆల్కహాల్' అని ఓ పేరుని రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. రీసెంట్ టైంలో హిట్ సినిమాలతో ఆకట్టుకుంటున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్.. అల్లరోడితో ఈ మూవీని నిర్మించనుందని సమాచారం.

'సుడిగాడు' తర్వాత తర్వాత అల్లరి నరేశ్.. కెరీర్ పరంగా కాస్త టర్న్ తీసుకున్నాడు. 'ఉగ్రం' మూవీతో డిఫరెంట్ ప్రయత్నం చేసి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. మళ్లీ అదే దర్శకుడితో కలిసి 'నాంది' చేశాడు. కాకపోతే బాక్సాఫీస్ దగ్గర ఓ మాదిరి రెస్పాన్స్ అందుకుంది. 'బచ్చలమల్లి'పై నరేశ్ కాస్త ఎక్కువ అంచనాలు పెట్టుకున్నాడు గానీ పూర్తిగా ఇది నిరాశపరిచింది. అయినా సరే తగ్గకుండా ఆ తరహా కథతోనే 'ఆల్కహాల్' చేయబోతున్నాడని తెలుస్తోంది. త్వరలో ఈ ప్రాజెక్టుపై క్లారిటీ రావొచ్చు.



## పుష్ప'.. ఆ రోల్ నేనే చేయాల్సింది కానీ: నారా రోహిత్



'పుష్ప'లో ఎస్పీ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్రకు మొదట తనను సంప్రదించారని నారా రోహిత్ అన్నారు. 'భైరవం' ప్రచారంలో దీని గురించి మాట్లాడారు.

తెలుగు సినిమాకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన చిత్రాల్లో 'పుష్ప' ఒకటి. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఎస్పీ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్ర కోసం మొదట నారా రోహిత్‌ను సంప్రదించారట. ఆ పాత్రలో తన లుక్‌ను కూడా సిద్ధం చేశారని ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. మరి ఆ అవకాశం ఎలా మిస్ అయిందంటే..

'పుష్ప' సినిమాను పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఎస్పీ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్రలో మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ తన నటనతో ఆకట్టుకున్నారు. కొన్ని సన్నివేశాల్లో హీరోకు దీటుగా నటించి మెప్పించారు. అయితే ఈ పాత్ర కోసం మొదట చిత్రబృందం నారా రోహిత్‌ను సంప్రదించిందట. ఈ విషయం గురించి ఆయన మాట్లాడుతూ.. "కొవిడ్ సమయంలో మీసాలతో ఒక ఫొటోను సిద్ధం చేసి నాకు పంపారు. నిర్మాత ఆ పాత్ర గురించి మాట్లాడారు. ఆ తర్వాత సుకుమార్ కూడా దీనిపై నాతో చర్చించారు. అయితే, ఇది పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలి కాబట్టి.. అన్ని భాషల్లో నటులు ఉండాలని ఆ పాత్రలో ఫహాద్ ఫాజిల్‌ను తీసుకున్నారు" అని తెలిపారు. దీంతో మంచి పాత్ర మిస్ అయిందని అభిమానులు పేర్కొంటున్నారు.

థియేటర్లలో ధరల నియంత్రణకు చర్యలు.. బంద్ వెనుక శక్తులేమిటో విచారించాలి: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రస్తుతం నారా రోహిత్ 'భైరవం'తో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. బెల్లకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ నటించిన ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## రాజమౌళి మెచ్చిన మూవీ: 'టూరిస్ట్ ఫ్యామిలీ' ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్




శశికుమార్, సిమ్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'టూరిస్ట్ ఫ్యామిలీ'. ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది.

ప్రముఖ దర్శకుడు రాజమౌళి మెచ్చిన కామెడీ డ్రామా మూవీ 'టూరిస్ట్ ఫ్యామిలీ' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. 'జియో హాట్‌స్టార్'లో జూన్ 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. శశికుమార్, సిమ్రన్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు అభిషాన్ జీవింత్ తెరకెక్కించిన ఈ సినిమా మే 1న థియేటర్లలో విడుదలైంది. "అద్భుతమైన సినిమా చూశా. హృదయాన్ని కదిలించింది. కడుపుబ్బా నవ్వించింది. అభిషాన్ గొప్పగా రచించి, డైరెక్షన్ చేశారు. ఇటీవల కాలంలో చూసి బెస్ట్ సినిమా ఇది. మీరూ తప్పకుండా చూడండి" అని ఈ సినిమాని ఉద్దేశించి కొన్ని రోజుల క్రితం పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ హీరోలు రజనీకాంత్, సూర్య, శివకార్తికేయన్ టాలీవుడ్ హీరో నాని తదితరులు ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు. రూ.10 కోట్ల లోపు బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.75 కోట్లు వసూలు చేయడం విశేషం.

ధర్మదాస్ అలియాస్ దాస్ (శశికుమార్).. భార్య వాసంతి (సిమ్రన్), కుమారులతో కలిసి శ్రీలంక నుంచి భారత్‌కు అక్రమంగా వస్తాడు. వీళ్ల వివరాలు ఎవరికీ తెలియకుండా ఉండేలా దాస్ బావమరిది తగిన జాగ్రత్తలు తీసుకుంటాడు. ఎవరితోనూ మాట్లాడొద్దని, ఏ విషయాలు చెప్పొద్దని దాస్ ఫ్యామిలీకి చెప్పినా.. వారు దానికి భిన్నంగా ప్రవర్తిస్తారు. అదే వారిని సమస్యల్లో చిక్కుకునేలా చేస్తుంది. ఓ బాంబు బ్లాస్ట్‌కు దాస్ కుటుంబం కారణమని పోలీసులు గుర్తిస్తారు. మరి, నిజంగా ఆ ఘటనకు దాస్ కుటుంబమే కారణమా? అన్నది ఆసక్తికరం.



# ఐపీఎల్ టికెట్ల వ్యవహారంలో హెచ్‌సీఏ పాత్ర.. విచారణలో సంచలన విషయాలు

ఐపీఎల్ టికెట్ల వ్యవహారంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) పాత్రపై విజిలెన్స్ విచారణ పూర్తయ్యింది. ప్రాథమిక నివేదికను విజిలెన్స్ ప్రభుత్వానికి పంపింది. విచారణలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. టికెట్ల విషయంలో హెచ్‌సీఏ అధ్యక్షుడు సన్‌రైజర్స్ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి, తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు నిర్ధారణ అయ్యింది.

ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం పది శాతం టికెట్లు ఉచితంగా ఇస్తున్నా.. మరో పది శాతం టికెట్లు అదనంగా ఇవ్వాలని హెచ్‌సీఏ కార్యదర్శి ఒత్తిడి చేసినట్లు రుజువైంది. విజిలెన్స్ తమ నివేదికలో హెచ్‌సీఏపై చర్యలకు సిఫార్సు చేసింది.

కాగా, అదనపు టికెట్ల కోసం హెచ్‌సీఏ ఒత్తిడి తెస్తుందని సన్‌రైజర్స్ యాజమాన్యం బీసీసీఐకి ఫిర్యాదు చేసింది. మరో పది శాతం టికెట్లు అదనంగా ఇచ్చే ప్రసక్తే లేదని సన్‌రైజర్స్ యాజమాన్యం తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు డిమాండ్ చేశాడు.

వ్యక్తిగతంగా తనకు మరో పది శాతం టికెట్లు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చాడు. వ్యక్తిగతంగా టికెట్లు ఇచ్చే ప్రసక్తే లేదని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ తేల్చి చెప్పింది. సన్‌రైజర్స్ యాజమాన్యం టికెట్లు ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా జగన్మోహన్ రావు ఇబ్బందులకు గురి చేశాడు. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు వేయించాడు.



# దంచికొట్టిన జితేశ్ శర్మ.. క్వాలిఫయర్-1కు దూసుకెళ్లిన ఆర్సీబీ

**ఐపీఎల్‌లో 18లో భాగంగా చివరి లీగ్ మ్యాచ్‌లో లఖ్‌నవూను ఓడించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క్వాలిఫయర్‌కు-1కు దూసుకెళ్లింది.**

**లఖ్‌నవూ:** ఐపీఎల్ 18లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క్వాలిఫయర్ 1కు దూసుకెళ్లింది. లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత రిషబ్ పంత్ (118*: 61 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్స్‌లు) శతకంతో చెలరేగడంతో లఖ్‌నవూ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ జితేశ్ శర్మ (85 :33 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. విరాట్ కోహ్లీ (54: 30 బంతుల్లో 10 ఫోర్లు), మయాంక్ అగర్వాల్ (41: 23 బంతుల్లో 5 ఫోర్లు) దంచికొట్టారు. లఖ్‌నవూ బౌలర్లలో విలియమ్ ఓ రూర్క్ 2, అవేశ్ ఖాన్, ఆకాశ్ మహారాజ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌తో లీగ్ దశ పూర్తయింది. ఈ నెల 29న క్వాలిఫయర్ 1లో పంజాబ్‌తో బెంగళూరు ఢీకొట్టనుంది. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్‌కు దూసుకెళుతుంది. ఓడిన జట్టు క్వాలిఫయర్ 2లో తలపడనుంది.

**దంచికొట్టిన జితేశ్..**

భారీ లక్ష్యఛేదనలో ఆర్సీబీకి ఓపెనర్లు కోహ్లీ, ఫిల్ సాల్ట్ శుభారంభం అందించారు. విలియం ఓ రూర్క్ ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో కోహ్లీ వరుసగా నాలుగు ఫోర్లు బాదాడు. సాల్ట్ కూడా జోరు కొనసాగించడంతో 5 ఓవర్లకు స్కోరు 60కి చేరింది. అయితే, దూకుడుగా ఆడుతున్న సాల్ట్‌ను ఆకాశ్ మహారాజ్ ఔట్ చేశాడు. అనంతరం ఓ రూర్క్ ఒకే ఓవర్‌లో పటిదార్ (14), లివింగ్‌స్టన్ (0)లను వెనక్కి పంపాడు. అర్ధ శతకం పూర్తి చేసుకున్న కోహ్లీ అవేశ్ ఖాన్ బౌలింగ్‌లో బదోని చిక్కాడు. 123 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన బెంగళూరును జితేశ్, మయాంక్ అగర్వాల్ ఆదుకున్నారు. ముఖ్యంగా జితేశ్ మంచి టైమింగ్‌తో భారీ షాట్లు ఆడటంతో లక్ష్యం వేగంగా కరిగిపోయింది. అతను 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్నాడు. విలియం ఓ రూర్క్ వేసిన 18 ఓవర్‌లో జితేశ్ రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లు బాదేయడంతో ఆర్సీబీ విజయం ఖరారైపోయింది.

**శతకంతో చెలరేగిన పంత్..**

ఈ సీజన్‌లో పేలవ ప్రదర్శన చేసిన లఖ్‌నవూ కెప్టెన్ రిషభ్ పంత్ (118*; 61 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్స్‌లు) లీగ్ చివరి మ్యాచ్‌లో సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. 29 బంతుల్లో అర్ధ శతకం, 54 బంతుల్లో సెంచరీ చేశాడు. మరోవైపు గత మ్యాచ్‌లో శతకం బాదిన మిచెల్ మార్ష్ (67; 37 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓపెనర్ మాథ్యూ బ్రీట్జ్కే (14) త్వరగానే నిష్క్రమించగా.. మార్ష్, పంత్ రెండో వికెట్‌కు 78 బంతుల్లో 152 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. నికోలస్ పూరన్ (13) పరుగులు చేశాడు. బెంగళూరు బౌలర్లలో నువాన్ తుషార, భువనేశ్వర్ కుమార్, రొమారియో షెఫర్డ్ తలో వికెట్ పడగొట్టారు.

# కెప్టెన్సీ విషయంలో గిల్ కన్నా.. పంత్‌కే నా ఓటు: వీరేంద్ర సెహ్వాగ్



**టీమ్ఇండియా టెస్ట్ కెప్టెన్ నియామకం విషయంలో పంత్‌కే తన ఓటు అని భారత జట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నారు.**

టెస్ట్ కెరీర్‌కు రోహిత్ శర్మ వీడ్కోలు పలికిన అనంతరం ఆ బాధ్యతలు శుభ్‌మన్ గిల్‌కు దక్కాయి. రిషభ్ పంత్‌ను వైస్‌కెప్టెన్‌గా సెలెక్టర్లు ఎంపిక చేశారు. జూన్ 20 నుంచి టీమ్ఇండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా ఐదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీకి ఇది పరీక్షే. నిజానికి జస్ప్రీత్ బుమ్రానే సారథి పదవి వరించేది. కానీ, ఫిట్‌నెస్ సమస్యలు, వర్క్‌లోడ్ వంటి కారణాలతో సెలక్టర్లు కేఎల్ రాహుల్ , రిషభ్ పంత్‌ను కాదని శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గుచూపారని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అన్నాడు. దీనిపై భారతజట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ మాత్రం దీనిపై భిన్నాభిప్రాయం వ్యక్తం చేశాడు.

'కెప్టెన్సీకి గిల్ సెకండ్ బెస్ట్ ఆప్షన్. ఫిట్‌నెస్ సమస్యల వల్ల తుదిజట్టులో ఆడలేని వారికి సారథ్య బాధ్యతలు ఎలా అప్పగిస్తారు. అందుకే సెలెక్టర్లు గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు' అని మనోజ్ తివారీ విశ్లేషించాడు. ఈ వ్యాఖ్యలను వీరేంద్ర సెహ్వాగ్ సమర్థిస్తూనే... కెప్టెన్సీ విషయంలో మాత్రం తన ఓటు రిషభ్‌పంత్‌కే అన్నాడు. 'ఈ ఒక్క సిరీస్ కోసం అయితే బుమ్రాను కెప్టెన్‌గా నియమించొచ్చు. దీంతో ఏ ఇబ్బందీ లేదు. కానీ, దీర్ఘకాలానికి సంబంధించి మాత్రం ఈ నిర్ణయం సరైంది కాదు. ఎందుకంటే భారతజట్టు ఓ సంవత్సరంలో పది టెస్టు మ్యాచ్‌లు ఆడుతుందనుకుంటే.. అతడు అన్ని మ్యాచ్‌లకూ అందుబాటులో ఉండలేడు. ఈ నేపథ్యంలో బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇవ్వకపోవడం సరైనదే. గిల్‌కు కెప్టెన్సీ అప్పగించిన విషయంలో మనోజ్ తివారీ అభిప్రాయంతో నేను ఏకీభవించను. నా దృష్టిలో టీమ్ఇండియాకు సారథిగా రిషభ్ పంత్ సెకండ్ బెస్ట్ ఆప్షన్. గిల్ మూడో ఆప్షన్' అని వీరేంద్ర సెహ్వాగ్ కుండబద్దలు కొట్టినట్లుగా తన అభిప్రాయాన్ని చెప్పాడు.

అలాగే.. రిషభ్ పంత్‌కు తాను ఎందుకు మద్దతు ఇస్తున్నాడో వివరించాడు. 'టెస్ట్ క్రికెట్‌కు పంత్ చేసినంతగా, ఇతర ఆటగాళ్లెవరూ చేయలేదు. క్రికెట్ అభిమానులను టెస్ట్ మ్యాచ్‌లు చూసేలా కట్టిపడేసింది విరాట్ . అతడి తర్వాత ఈ పని చేసింది కేవలం పంత్ మాత్రమే. యాక్సిడెంట్ తర్వాత అతడు జట్టులోకి పునరాగమనం చేశాడు. ఆ ప్రమాదపు ఛాయలు తన ఆటపై పడకుండా శ్రమించాడు. ఇప్పుడేమో ఏకంగా టీమ్ఇండియాకు టెస్ట్ ఫార్మాట్లో వైస్ కెప్టెన్ అయ్యాడు. పడిలేచిన కెరటంలా తిరిగొచ్చాడు. అందుకే సెలెక్టర్లు భవిష్యత్తులో అయినా పంత్‌కు కెప్టెన్‌గా పగ్గాలు అప్పగించాలి. చాలా కొద్ది మంది బౌలర్లు మాత్రమే టీమ్ఇండియాకు సారథిగా వ్యవహరించారు. నేను క్రికెట్ ఆడిన కాలంలో కేవలం అనిల్‌కుంబ్లేనే ఆ ఘనత సాధించాడు. అలాగే అతడు ప్రతి మ్యాచ్‌కూ అందుబాటులో ఉన్నాడు' అని సెహ్వాగ్ ముగించాడు.



# ఈ ఓటమి మాకు ఓ మేల్కొలుపు: హార్దిక్ పాండ్య

ఐపీఎల్ 2025లో భాగంగా పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ ఓటమి పాలైంది. దీనిపై మ్యాచ్ అనంతరం ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్య స్పందించాడు.

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సోమవారం ముంబయి ఇండియన్స్ , పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లకు ఏడు వికెట్లు నష్టపోయి 184 పరుగులు చేసింది. దీనికి బదులుగా పంజాబ్ 18.3 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇలా ఈ పోరులో పంజాబ్ కింగ్స్ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య స్పందించాడు.

'ఈ ఓటమి మాకు ఓ మేల్కొలుపులాంటిది. జట్టు 20 పరుగులు తక్కువ చేసింది. టోర్నీలో ఇంతవరకు చాలా చక్కగా ఆడాం. కానీ, ఈ మ్యాచ్‌లో మాత్రం మా ఉత్తమ ఆటతీరును ప్రదర్శించలేదు. ఐపీఎల్ అంటేనే ఇలా ఉంటుంది. ముంబయి ఇండియన్స్ అయిదు టైటిల్స్‌ను గెలిచింది. ఇది అంత తేలికైన విషయం కాదు. యాక్సిలరేటర్ మీద నుంచి మనం కాలు తీస్తే.. ప్రత్యర్థులు గెలవడానికి ప్రయత్నిస్తారు. ఇదో చిన్న తప్పిదం. ఈ ఓటమి నుంచి మేము చాలా నేర్చుకుంటాం' అని హార్దిక్ పాండ్య అన్నాడు.

అలాగే తమ బౌలింగ్ దళం ప్రదర్శన గురించి కూడా హార్దిక్ మాట్లాడాడు. 'మా బౌలర్లు పూర్తి శక్తిసామర్థ్యాల మేరకు ప్రదర్శన చేయలేదు. కొన్ని పేలవమైన బంతులను సంధించారు. మరికొన్ని చక్కటి బంతులకు కూడా పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లు పరుగులు రాబట్టారు. మొత్తానికి మా బౌలింగ్‌లో వైఫల్యాలను వారు చక్కగా ఉపయోగించుకున్నారు' అని విశ్లేషించాడు.




# ఐపీఎల్ ఫైనల్‌లో 'సిందూర్' స్పెషల్..

**రియల్ హీరోస్‌కు బీసీసీఐ ఆహ్వానం ఐపీఎల్ ఫైనల్ పోరు సమయంలో సాయుధ దళాలను బీసీసీఐ ప్రత్యేకంగా గౌరవించనుంది. ఈ మేరకు త్రివిధ దళాల అధిపతులకు ఆహ్వానం పంపింది.**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ తుదిదశకు చేరుకుంది. సరిగ్గా వారం రోజుల్లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈసారి తుది పోరు మరింత ప్రత్యేకంగా మారనుంది. ఇందుకోసం బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతం చేసిన మన సాయుధ దళాలను ఫైనల్ మ్యాచ్ సందర్భంగా సత్కరించనుంది. ఈ మేరకు వారికి ఆహ్వానాలను పంపించినట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. ''ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సాయుధ దళాలు ప్రదర్శించిన శౌర్య, పరాక్రమాలు.. దేశ రక్షణ కోసం వారి నిస్వార్థ సేవ ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. అందుకే.. ఐపీఎల్ ముగింపు వేడుకలను మన సాయుధ దళాలను గౌరవించుకునేందుకు అంకితమివ్వాలని నిర్ణయించాం. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి, వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, మిలిటరీ టాప్ ర్యాంక్ అధికారులు, పలువురు జవాన్లను ముగింపు వేడుకకు ఆహ్వానించాం. క్రికెట్ అంటే ఎంతో మందికి ఇష్టమే. కానీ, దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత కంటే ఏదీ ఎక్కువ కాదు'' అని సైకియా వెల్లడించారు. జూన్ 3న అహ్మదాబాద్ వేదికగా ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ముగింపు వేడుకల్లో ప్రముఖ గాయకుల ప్రదర్శనలతో పాటు మిలిటరీ బ్యాండ్స్‌తో పరేడ్ కూడా ఉండే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి మే 26నే ఐపీఎల్ ఫైనల్ జరగాల్సి ఉండగా.. 'ఆపరేషన్ సిందూర్'తో భారత్‌పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో టోర్నీని వారం రోజుల పాటు నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొన్ని మార్పులతో బీసీసీఐ షెడ్యూల్‌ను ప్రకటించింది. భద్రతా కారణాల రీత్యా ఫైనల్ మ్యాచ్ వేదికను కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు మార్చింది.